# CENTRAL BOARD OF SECONDARY EDUCATION

## CLASS XII –2017–18

## TELANGANA TELUGU (CODE–189)

## SAMPLE QUESTION PAPER

సమయం: 3 గంటలు                                                                                    మార్కులు: 100

విభాగం – ఎ Section–A (23 Marks)

1. ఈ క్రింది వానిలో ఏవైనా రెండింటికి గణవిభజన చేసి పద్యలక్షణాలతో సమన్వయం చేయండి     5M

   (This question contains 2 bits with 2.5 marks each)

   i. ఇంద్రాక నీదు పలుకుల!  దెందము తాపంబు గొంత డిందుపడియె; నా
   ii. అది సభయే ప్రియం బెసఁగ నార్యులు నిల్వరయేని?నార్యులే
   iii. నీతికి బాహ్యులైన, ధరణీవర! మెత్తురె వారి నుత్తముల్?
   iv. బ్రదుకు, చేటు, పొగడువడుట, దూఱొందుట,!

2. ఈ క్రింది వానిలో రెండింటికి అలంకారం గుర్తించి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి     2 x 5 = 10M

   i. ఓ రాజా! నీ కీర్తి హంస వలె ఆకాశగంగలో ఓలలాడుతున్నది.
   ii. సంసార సాగరాన్ని ఈదడం చాలా కష్టం.
   iii. సీత ముఖము చంద్రబింబము వలె ప్రకాశిస్తున్నది.

3. **ఈ క్రింది ఆంగ్ల గద్యాంశాన్ని చదివి తెలుగులోనికి అనువదించండి**     1 x 8 =8M

We proud Indians, even in the 21st century, rejoice in celebrations when a boy is born, and if it is a girl, a muted or no celebration is the norm. Love for a male child is so much that from immemorial, we are discriminate against her throughout her life. Though our religious beliefs make women a goddess, we fail to recognize her as a human being first; we worship goddesses but we exploit girls. We are a society of people with double standards as far as our attitude towards women is concerned; our thoughts and preaching are different from our actions.

విభాగం-బి **Section-B (10 Marks)**

4. క్రింది గద్యాంశాన్ని చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి 5 x 2 = 10M

"భాష మారిపోతోంది... సమకాలీన సమాజం మారిపోతోంది. ధోరణులు మారిపోతున్నాయి. కవి అయినవాడు మారుతున్న సమాజాన్ని అర్థం చేసుకొని సమకాలీన జీవనచిత్రణ చెయ్యాలి" అనే డా॥ సింగిరెడ్డి నారాయణ రెడ్డి కరీంనగర్ జిల్లా లోని హనుమాజి పేట అనే కుగ్రామంలో 1931 జూలై 29 వ తేదిన పుట్టి, నిజాం ఏలుబడిలో డిగ్రి దాక ఉర్దూ మాధ్యమంలో చదువుకొని కూడా సహజమైన ప్రతిభతో జ్ఞానపీఠాన్ని తెలుగు నేలకు తెచ్చారు. సినారె సాహితీ పథ ప్రస్థానం – ఓ అద్భుతం. హరికథలు విని తెలుగు నుడికారాన్ని, బుర్రకథలు, ఒగ్గుకథలు విని లయ జ్ఞానాన్ని ఒంట పట్టించుకొని– భావ రాగ తాళయుక్త బోధనాశైలితో తెలుగు ఆచార్యునిగా దశాబ్దాలపాటు ఆయన రాణించిన తీరు – ఓ అబ్బురం! సంప్రదాయ కవిత్వానికి విశ్వనాథ, భావ కవిత్వానికి రాయప్రోలు, అభ్యుదయానికి శ్రీశ్రీ నిలువెత్తు సంతకాలుగా నిలిచిన రోజుల్లో– వారికి భిన్నంగా చారిత్రక అంశాలతో కథాత్మక గేయకావ్యాలను సినారె ఆవిష్కరించారు. గేయాన్ని సైతం వేర్వేరు గతుల్లో రాసి పద్యంలా హృద్యంగా పరుగులెత్తించడం సినారె విలక్షణతగా సన్నుతులందు కొంది 'మానవీయ కవిత్వం రాయడానికి ప్రేరణ గుఱ్ఱం జాషువా' అని స్పష్టీకరించిన సినారె – ప్రగతిశీల విశ్వ మానవతావాద నారుమడిలో నిత్య చైతన్యశీలిగా పండించిన కవితా రాజనాలు లెక్కలేనన్ని!

'కాగితాలెన్నెన్ని పితికితే కవిత ఒలికెను చుక్కలా, అనుభవాలెన్నెన్ని అతికితే ఆత్మ మొలిచెను మొక్కలా' అన్న సినారె కవితాత్మ ఆయన రచనలన్నింటా నిండుగా పరచుకొని ఉంటుంది. ఏ ఉద్యమంతో సంబంధం లేకుండా ఆయన సాగించిన సృజనాత్మక ప్రయాణం, డెబ్భైకి పైగా విరచిత పుస్తకాలుగా కాదు, లక్షలాది శిష్యుల మస్తకాలకు పచ్చటి ప్రేరణగా విరాజిల్లుతోంది. కవిత్వం రాయడం కోసమే తన జీవితం అన్న సినారె – మూడున్నర వేలకుపైగా చలనచిత్ర గీతాలతో సినీసాహిత్యాన్ని పరిపుష్టం చేశారు.1988లో ప్రతిష్టాత్మక జ్ఞానపీఠం, 1992లో పద్మభూషణ్, 1997లో దక్షిణాది నుంచి తొలి కవి శ్రేష్టుడిగా రాజ్యసభా సభ్యత్వం వంటివి ఆయన కోరి వరించాయి. సినారె గ్రంథాలు సంస్కృతం, హిందీ, మలయాళం, ఉర్దూ, కన్నడ వంటి దేశభాషల్లోనే కాదు... ఫ్రెంచ్,ఇంగ్లీషుల్లోకీ అనువాదమై ప్రపంచ సాహిత్యాన్నీ సుసంపన్నం చేశాయి. "తెలుగు జాతి మనది– నిండుగ వెలుగు జాతి మనది" అన్న సినారె తెలుగువారి వైభవోజ్జ్వల దీప్తి!

i. సి. నారాయణ రెడ్డి గారి గ్రంథాలు ఏ యే భాషల్లోకి అనువదింపబడినవి?
ii. సినారె గారిని ఏ సంవత్సరంలో ఏ యే అవార్డులు వరించినవి?
iii. సినారె గారు తెలుగు నుడికారాన్ని, లయజ్ఞానాన్ని ఎలా ఒంటపట్టించుకున్నారు?
iv. సంప్రదాయ కవిత్వానికి, భావ కవిత్వానికి, అభ్యుదయ కవిత్వానికి ప్రతీకలుగా నిలిచిన వారు ఎవరు?
v. సినారె గారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారు?

## విభాగం – సి Section–C (10 Marks)

5. ఈ క్రింది వానిలో ఏదైనా ఒక విషయాన్ని గురించి రెండు వందల పదాల్లో వ్యాసం రాయండి 1 x 10 = 10M

   i. సమాచారహక్కు చట్టం.

   ii. మానవ సంబంధాలు

   iii. సంపూర్ణ అక్షరాస్యతా సాధనకు మార్గాలు

## విభాగం – డి Section–D (57 Marks)

6. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని నాలుగింటికి ఏకవాక్య/పదరూపంలో సమాధానం రాయండి 4 x 1 = 4M

   i. తెలుగు భాష ఏ భాషా కుటుంబానికి చెందింది?

   ii. 'వాగ్భూషణమ్ భూషణమ్' ఎవరి రచన?

   iii. భారతీయ భాషలో శబ్దజాలం ఎక్కడి నుండి పుట్టుకొచ్చింది?

   iv. భాష ఏ సంస్కృతికి వచో రూపం?

   v. భారతీయుల సంస్కృతి ఏ భాషా సాహిత్యాల్లో నిక్షిప్తమై ఉన్నది?

   vi. మానవుడు శాస్త్రాభివృద్ధికి పూనుకోవడం వల్ల ఏం జరిగింది?

7. ఈ క్రింది ప్రశ్నల్లో ఏవేని రెండింటికి నూట ఇరవై పదాలలో సమాధానాలు రాయండి. 2 x 5 = 10M

   i. సంస్కృతి అనగా నేమో విపులంగా రాయండి.

   ii. భాష–చరిత్ర–సంస్కృతికి ఉన్న సంబంధాన్ని వివరించండి

   iii. సినారె కవిత్వంలోని మానవతా భావాలను వివరించండి

   iv. మీ పాఠ్యభాగం ఆధారంగా డా॥సి.నారాయణరెడ్డి కవితా వైశిష్ట్యాన్ని తెలపండి

8. క్రింది వానిలో ఒక పద్యాన్ని పరిచయం చేసి అన్వయక్రమంలో ప్రతి పదానికి అర్థం వ్రాసి తాత్పర్యాన్ని పేర్కొనండి
1 x 8 = 8M

   i. అది సభయే ప్రియం బెసఁగ నార్యులు నిల్వరయేని?నార్యులే
   మదిఁదలఁపఁగ వారలు సమంచిత ధర్మము వల్కరేని? న
   ట్టిదియును ధర్మువే తగ ఘటించిన నిక్కము లేదయేనిఁ?దాఁ
   బదిలపు నిక్కమేయొక నెపంబిడు చొప్పగునేని భూవరా!

   ii. నీతి పథంబునన్ బ్రదుక నేర్చుట యుత్తమభంగి; శౌర్య సం
   జాతులై కరం బలరు సంపద లొందుట మధ్యవృత్తి; య
   స్పీతములైన భారవహజీవనముల్ దలఁపం గనిష్ఠముల్;
   నీతికి బాహ్యులైన, ధరణీవర! మెత్తురె వారి నుత్తముల్?

9. క్రింది వానిలో ఒకదానికి అర్థ సందర్భాల్ని రాయండి 1 x 3 = 3M

i. నీ కొడుకు నుల్లము నున్నటులాడఁగూడునే.

ii. ధర్మసుతుచందమును విదితంబు నీకు.

10. క్రింది వానిలో ఒకదానికి నూట యాభై పదాలలో సమాధానం రాయండి 1 x 8 = 8M

i. ధృతరాష్ట్రునికి ఆయా సందర్భాలలో విదురుడు చెప్పిన నీతులు తెలుపండి.

ii. విదురుడు ధృతరాష్ట్రునికి చేసిన హితోపదేశాన్ని, కర్తవ్యోపదేశాన్ని వివరించండి.

11. క్రింది వానిలో ఒకదానికి నూట యాభై పదాలలో సమాధానం రాయండి 1 x 8 = 8M

i. రామయ్య వ్యక్తిత్వాన్ని వివరించండి

ii. చంద్రం పాత్రను వివరించండి

12. క్రింది ప్రశ్నలలో ఒకదానికి నూట యాభై పదాలలో సమాధానం రాయండి 1 x 8 = 8M

i. అల్లసాని పెద్దన కవితా వైభవం గురించి రాయండి

ii. శ్రీశ్రీ గురించి రాయండి

13. క్రింది వానిలో ఏవేని రెండింటికి నూరు పదాలలో సమాధానాలు రాయండి 2 x 4 = 8M

i. నవల స్వరూప స్వభావాల్ని తెల్పి, వికాశ దశను విశ్లేషించండి

ii. శతక లక్షణాల్ని తెల్పి ఏదైనా ఒక భక్తి శతకాన్ని పరిచయం చేయండి

iii. నాటక లక్షణాలను రాయండి

iv. నీతి శతకాన్ని గురించి ఉదాహరణలతో రాయండి

---x---